



www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

ఆదివారం | 05.05.2024 | హైదరాబాద్




# అమ్మలాంటి ఆలన.. జనం మెచ్చేలా పాలన..



- 15 ఏళ్ల తర్వాత టాప్‌గేర్‌లో కాంగ్రెస్
- పార్టీలోకి వెల్లువెత్తుతున్న వలసలు
- ఎన్నిక ఏదైనా కాంగ్రెస్‌దే విజయమనే పరిస్థితులు
- కాంగ్రెస్‌కు పునర్వైభవం తెచ్చిన ఝాన్సీరాజేందర్‌రెడ్డి
- అడ్మినిస్ట్రేషన్‌లో యశస్విని‌రెడ్డి మార్క్



**పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో మునుపెన్నడు లేని జోష్ కనిపిస్తోంది. హనుమాండ్ల ఝాన్సీరెడ్డి నాయకత్వంలో 15 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ టాప్‌గేర్‌తో దూసుకెళ్తోంది. టిఆర్ఎస్ పార్టీ నుంచి వలసలు వెల్లువెత్తుతుండడంతో పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఎన్నిక ఏదైనా విజయం మాత్రం కాంగ్రెస్‌దే అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పథకాల అమలులో స్పీడ్ పెంచారు. ఇలా అత్త ఝాన్సీరెడ్డి.. కోడలు యశస్వినిరెడ్డి అటు రాజకీయంగా.. ఇటు పాలనాపరంగా దూసుకెళ్తుండడంతో కారు పార్టీ నేతలు కలవరపడుతున్నారు. రోజురోజుకు బీఆర్ఎస్ ఖాళీ అవుతుండడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు షాక్‌కు గురవుతున్నారు. 'చే'జారిపోతున్న నేతలు, కార్యకర్తలను కాపాడుకోలేక నానా తంటాలు పడుతున్నారు.**

పాలకుర్తి / విశాలభారతి





## రాజకీయాలకు కొత్త అన్నారు.. కానీ..

సరిగ్గా 7 నెలల క్రితం పాలకుర్తి నియోజకవర్గం రాజకీయాల్లోకి అడుగు పెట్టారు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి. అయితే తమది వ్యాపార కుటుంబమని, రాజకీయాలు ఏమాత్రం తెలియవని, అలాంటి వ్యక్తి ఎన్నికల్లో నిలబడి ఏం చేస్తారంటూ ఎర్రబెల్లి, ఆయన అనుచర వర్గం పనికట్టుకుని దుష్ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో పౌరసత్వం పేరుతో ఝాన్సీ రెడ్డికి టికెట్ రాకుండా కుట్రలు చేశారు. అయితే సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఝాన్సీ రెడ్డి.. తన స్థానంలో తన కోడలు యశస్విని రెడ్డిని ఎమ్మెల్యే ఎన్నిక బరిలో నిలిపారు. దాదాపు 50 వేల మెజారిటీతో కోడలును గెలిపించి ఎర్రబెల్లిని మట్టి కరిపించారు. దీంతో తనకు రాజకీయం కొత్తేమో గాని వ్యూహ ప్రతి వ్యూహాలు కొత్త కాదంటూ ఝాన్సీ రెడ్డి నిరూపించారు.

## ఎంపీ ఎన్నికల ప్రచారంలో అత్తాకోడళ్ల దూకుడు

ఎంపీ ఎన్నికల ప్రచారంలో ఝాన్సీరెడ్డి, యశస్వినిరెడ్డి దూకుడు పెంచారు. వరంగల్ పార్లమెంటు నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న కడియం కావ్యను గెలిపించ డానికి మండుటెండను సైతం లెక్కచే యకుండా ప్రచారం చేస్తున్నారు. నియోజక వర్గాన్ని మొత్తం చుట్టే స్తూ.. గ్రామాల్లో ప్రజలను కలుస్తూ ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తు న్నారు. ఆరు గ్యారెంటీల గురించి చెబుతూ కడియం కావ్య గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు.

## ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ..

రాజకీయాల్లోకి రాక ముందు నుంచే హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబం సేవారంగంలో ఉన్నారు. తమ సొంత గడ్డ అయిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం గత 30 ఏళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తమ సేవా కార్యక్రమాలను విస్తృతపరిచేందుకు రాజకీయాల్లోకి వచ్చారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నారు ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి. కార్యకర్తలు, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తామున్నామంటూ భరోసా ఇస్తున్నారు. ఆపదలో ఉన్న వాళ్లకు ప్రభుత్వపరంగా.. తమ ట్రస్ట్ పరంగా చేయూతనిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలను తమ సొంత బిడ్డల్లా చూసుకుంటూ అమ్మలాంటి పాలన అందిస్తున్నారు.

## పాలనలో ఝాన్సీరెడ్డి మార్క్

ఓ వైపు ఝాన్సీ రెడ్డి పార్టీని బలోపేతం చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే.. మరో వైపు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తనదైన స్టైల్ లో పాలనపై పట్టు బిగించారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పథకాల అమలును పర్యవేక్షిస్తున్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర ప్రభుత్వ కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు అధికారులతో రివ్యూ నిర్వహిస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నారు. అలాగే ఎంపీ ఎన్నికల ప్రచారంలో కడియం కావ్య గెలుపు కోసం ప్రచారమూ నిర్వహిస్తున్నారు. ఇలా అత్త అడుగుజాడల్లో నడుస్తూ.. ప్రజల్లో మమేకం అవుతూ.. పాలకుర్తి ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయేందుకు శ్రమిస్తున్నారు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

## ఝాన్సీరెడ్డి లీడర్‌షిప్.. టాప్‌గేర్‌లో కాంగ్రెస్

15 ఏళ్లుగా సరైన నాయకత్వం లేక ఇబ్బందులు పడుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రూపంలో పవర్ ఫుల్ లీడర్ లభించారు. ఎర్రబెల్లి పాలనలో వివక్షకు గురైన కాంగ్రెస్ శ్రేణులకు, ప్రజలకు ఝాన్సీ రెడ్డి అండగా నిలబడ్డారు. ఎన్నో ఏళ్లుగా తమకంటూ ఓ ఎమ్మెల్యే లేక అవస్థలు పడుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు యశస్విని రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి భరోసా కల్పించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నారు. నేతలు, కార్యకర్తల పట్ల చూపుతున్న ఆదరాభిమానాలకు ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు అబ్బుర పడుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నుంచి వేల సంఖ్యలో శ్రేణులు కాంగ్రెస్ లో చేరుతున్నారు.









## ఝాన్సీరెడ్డి మేడం వచ్చాక కొండంత బలం వచ్చింది..

ఝాన్సీ రెడ్డి మేడం పాలకుర్తికి రాక ముందు మా కాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి దారుణంగా ఉండేది. ఎర్రబెల్లి దయాకర్ రావు మాపై వివక్షత చూపేవారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు మాకు స్థానం ఉండేది కాదు. పైన మా ప్రభుత్వం ఉన్న ఇక్కడ మాత్రం వేరే ఎమ్మెల్యే ఉండేవారు. దీంతో మాకు చాలా కష్టంగా ఉండేది. కానీ ఝాన్సీ మేడం వచ్చాక మాకు కొండంత బలం వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి మేడం జవసత్వాలు కల్పించారు.

**వంగాల సుధాకర్**
**- మల్లంపల్లి, పాలకుర్తి మండలం**



## మేడంలు ఇద్దరూ నిత్యం అందుబాటులో ఉంటున్నారు

మాకు ఏ కష్టం వచ్చినా ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి మేడంలిద్దరూ వెంటనే స్పందిస్తున్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల బాగోగులు చూసుకుంటున్నారు. చావులకు, శుభకార్యాలకు హాజరవుతూ సహాయ సహకారాలు అందిస్తున్నారు.

**ప్రశాంత్‌గౌడ్**
**కొండాపురం, రామపర్తి మండలం**

